మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

### ఉత్తమ మున్సిపాలిటీగా

# కొత్తకోటకు అవార్డు..



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి వివిధ కేటగిరిలో అవార్డులు రాగా, వనపర్తి జిల్లాలోని కొత్తకోట మున్సిపా లిటీకి 15-25 వేల జనాభ కేటగి రిలో 3వ స్థానంలో అవార్డు సొం తం చేసుకుందని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఐడీ ఓసీ సమావేశ మందిరంలో తెలం గాణ క్రీడా ప్రాంగణాలు, నర్స రీలు, స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలపై మున్సిపల్ కమిష నర్‌లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - మిగతా2లో..

### 7న ఆయకట్టుకు

# కోయిల్‌సాగర్ నీటివిడుదల

- కోయిల్‌సాగర్ ఈఈ ప్రతాప్‌సింగ్
- ఆరుతడిపంటలకే నీటి విడుదల



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు

**దేవరకద్ర, నవంబరు 25 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నుండి రబికిగాను ఆయక ట్టుకు వచ్చేనెల డిసెంబరు 7 నుండి సాగు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఈఈ ప్రతాప్‌సింగ్ శుక్రవారం తెలిపారు. నీటి పారుదల సలహామండలి సూచనమే రకు ఈ నీటిని కేవలం ఆరుతడి పంటలకు మాత్రమే విడుదల చేస్తున్నామన్నారు. 5 విడుతలుగా ఈ నీటిని ఆయకట్టుకు సరఫరా చేయడం జరుతుందన్నారు. - మిగతా2లో..




# దుందుభికి.. దిక్కెవరు..!

- దోపిడికి గురవుతున్న వాగు..
- దాసర్లపల్లిలో భారీ ఎత్తున ఇసుక నిల్వలు
- ఎస్పీ పర్యటన తర్వాత ఊపందుకున్న ఇసుక అక్రమ రవాణా

**ఉప్పునుంతల, నవంబరు 25 ప్రభాతవార్త :** మండలంలో ప్రవహిస్తున్న దుందుబి వాగు దోపిడికి గురవుతున్నా దిక్కులేక మండల ప్రజలు, రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో గురువారం రాత్రి భారీ ఎత్తున ట్రాక్టర్లద్వారా ఇసుకను గ్రామంలోని పలు ఇండ్ల ముందు పశువుల పాకవద్ద మాఫియాకు అనువైన ప్రాంతాల్లో భారీ ఎత్తున ఇసుక నిల్వలు చేశారు. కొంతమంది ఇసుక మాఫియాగా ఏర్పడి అధికారులకు ఆమ్యామ్యాలతో సరిపుచ్చి రెచ్చిపోతున్నారు. ఈ విషయంపై అధికారులకు చెప్పినా పెడచెవిన పెట్టి మాఫియాకు కొమ్ము కాస్తున్నారు. తమ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపద ఇతర ప్రాంతాలకు తరలిస్తే తమ భవిష్యత్తు ఏంటని రైతులకు ప్రశ్నార్థకంగా మారింది. ప్రశ్నించే వారిపై బెదిరింపులతో పాటు వారిని ఏదోరకంగా హింసించే ప్రయత్నంలో ఆ గ్రామానికి చెందిన ముఠా అధికారులకు కుమ్మక్కై విజృంభిస్తున్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారి, ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రెండు రోజుల్లోనే ఇసుక మాఫియా రెచ్చిపోవడం గమనార్హం. దుందుబి వాగును తోడేయమని అధికారులే సూత్రధారులా లేక ప్రజా ప్రతినిధులే సూత్రధారులా అని ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని తోడేస్తున్న దుందుబి వాగుపై ప్రత్యేక దృష్టి సారించి నివారించే ప్రయత్నం చేయకపోతే భవిష్యత్ తరం ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందనిఆయా ప్రాంతాల వాసులు వేడుకుంటున్నారు. అదేవిధంగా మొల్గర, సదగోడు గ్రామాల్లో అధికారుల అండదండలతో భారీ ఎత్తున ఇసుకను తరలించే ప్రయత్నంలో ఉన్నారు.

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు..

# తొలిమెట్టు మనఊరు మనబడి..!

- ఆకట్టుకునేలా బోధన ఉండాలి..
- తల్లిదండ్రుల సహకారం అవసరం
- మన ఊరు మనబడితో పాఠశాలలు బలోపేతం
- ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలి: జిల్లా కలెక్టర్ శ్రీ కోయహర్ష

**నారాయణపేట, నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి మన ఊరు మనబడి ద్వారా చేపడుతున్న పనులకు తోడు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని రాష్ట్రవిద్యాశాఖ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఉదయం దామరగిద్ద మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్‌బాడీ మయాంక్ మిట్టల్‌తో కలిసి మన ఊరు మనబడి పనులను పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దామరగిద్ద మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి వివిధ గ్రామాలలో మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. కెజిబివి పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో మమేకమై ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. బోర్డుపై భారతదేశం పటం వేసి రాజధానులను గుర్తింపజేశారు. విద్యార్థులు అందరు 10/10 జిపిఎ సాధించే విధంగా చదవాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా



మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారితో మాట్లాడుతున్న కలెక్టర్

విటపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అక్కడ ఉన్న మధ్యాహ్న భోజనం ఏజెన్సీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా వారానికి మూడుసార్లు గుడ్లు ఇవ్వాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల గుడిమునకం పల్లిలో పనులపై ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను పది రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తల్లిదండ్రుల తోడ్పాటుతో ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, నాణ్యమైన బోధన - మిగతా2లో..

### ప్రభుత్వం పేద గిరిజనులందరికి

# ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలి

**ఎంపిపి మేఘారెడ్డి**

**చీకురుచెట్టు తాండాలో ఇంటి పట్టాలను పరిశీలించిన ఆర్డీఓ**

**పెద్దమందడి, నవంబర్ 25 ప్రభాతవార్త:** ప్రభుత్వం మండల పరిధిలోని చీకురుచెట్టు తాండా గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకున్న వారందరికి పట్టాలిచ్చి ఆదుకోవాలని ఎంపీపీ మేఘారెడ్డి, ఆర్డీఓ పద్మావతి కి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తహసిల్దార్ సంధ్య తో కలిసి ఆర్డీఓ, ఎంపీపీ చీకురుచెట్టు తాండాలోని ఇళ్ల స్థలాలను పరిశీలించారు. అంతకుముందు ఆర్డీఓ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ధరణి వెబ్‌సైట్ రిజిస్ట్రేషన్‌ల ప్రగతి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతయ్య, సర్పంచ్ రాధా కృష్ణ నాయక్, గ్రామస్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఆర్డీఓ తో మాట్లాడుతున్న ఎంపీపీ మేఘారెడ్డి

### ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదుపై

# ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్‌జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**మహబూబ్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2023లో భాగంగా ఈ పుల 26,27, తిరిగి డిసెంబర్ ,4 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు రోజులలో నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి బూతుస్థాయి అధికారి సంబంధిత పోలింగ్ కేంద్రానికి ఉదయం 10 గం.లకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. జనవరి 1,2023 నాటికి 18 సంవత్సరాల వయసు నిండే ప్రతి యువతీ, యువకులను గుర్తించి గరుడ ఆప్ లేదా ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని, ఇందుకుగాను బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించాలని ఆదేశించారు. అదేవిధంగా ట్రాన్స్ జెండర్స్‌ను గుర్తించి వారిని సైతం ఓటరు జాబితాలో నమోదు చేయాలని



జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

పేర్కొన్నారు. అంగవైకల్యం ఉన్న ఓటర్లను గుర్తించి సదరం డేటా ద్వారా వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, అలాగే ఇంతకు ముందు జాబితాలో ఉన్నవారిని, కొత్తగా నమోదు అయిన వారిని సైతం మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు - మిగతా2లో..

### 18 సంవత్సరాలు నిండిన యువతీ

# యువకులు ఓటరు నమోదు చేసుకోవాలి..

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 ప్రభాతవార్త:** నవంబర్ 26,27 డిసెంబర్ 3,4వ తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలు, ప్రత్యేక క్యాంపెయిన్ లు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ -2023లో భాగంగా ఈనెల 26, 27 డిసెంబర్ 3,4వ తేదీలలో నిర్వమించే ప్రత్యేక క్యాంపెయిన్‌లలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి సంబందిత పోలింగ్ కేంద్రానికి ఉదయం 10గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు. జనవరి 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను గుర్తించి గరుడ యాప్ లేదా ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని ఆయన సూచించారు. బిఎల్‌ఓ లు ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించాలని అదేవిధంగా ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయాలని అంగవైకల్యం ఉన్న ఓటర్లను గుర్తించి సదరం డేటా ద్వారా వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, జాబితాలో పేరు ఉన్న వారిని కొత్తగా నమోదు అయిన ఓటర్లను మ్యాపింగ్ చేయాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూడాలని, ఒకవేళ జాబితాలో పేర్లు లేనట్లయితే వారి పేర్లు నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ అక్షాంశాలు, రేఖాంశాలు గా తప్పనిసరిగా క్యాప్చర్ చేయాలని, సూపర్‌వైజర్లు ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. ప్రతి సూపర్ వైజర్ వారి పరిధిలో కనీసం 10%పోలింగ్ కేంద్రాలను సందర్శించి దృవీకరణ పత్రాన్ని సమర్పించాలని ఈఆర్‌ఓ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని అరంశాలను పరిశీలించి అర్హత ఉన్న వారందరిని ఓటరు జాబితాలో నమోదు అయినది, నమోదు కానిది పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారి నివేదికను సమర్పించాలని ఆయన సూచించారు.

# పట్టుబడిన నల్లబెల్లం ఏమైనట్లు...?

**వివరాలు చెప్పడానికి జంకుతున్న తెల్కపల్లి ఎక్సైజ్ అధికారులు**

**ఉప్పునుంతల, నవంబరు 25 ప్రభాతవార్త :** మండలంలో నల్లబెల్లం హైద్రాబాద్‌నుంచి వస్తున్నట్లు సమాచారం అందుకున్న తెల్కపల్లి ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కంసాన్‌పల్లి గ్రామ సమీపంలో ఎక్కి నిర్వహించారు. అర్ధరాత్రి తర్వాత నల్లబెల్లం మాఫియా ఇన్నోవా వాహనంలో తీసుకువస్తూ ఆబ్కారి అధికారులను గమనించి అతివేగంగా వెళ్తూ కంసాన్‌పల్లి శివారులో చీకటి వాగులో ఇన్నోవా వాహనం పడిపోయింది. పడిపోయిన వాహనాన్ని వెలికితీసిన అధికారులు 24 గంటలు దాటినా సమాచారం ఇవ్వకుండా దాచిపెడుతున్నారు. వివరాలు అడిగినా ఎక్సైజ్ సిఐ అత్యవసర పనులపై ఉన్నానని తర్వాత చెబుతానని దాటవేస్తున్నారు. దీనిపై పలు అనుమానాలకు తావిస్తుంది. తెల్కపల్లి ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఉప్పునుంతల మండలంలో నల్లబెల్లం, నాటుసారా, బెల్టుషాపులు విచ్చలవిడిగా నడుస్తున్నా ఆమ్యామ్యాలతో సరిపుచ్చుకుని కాలం వెళ్లదీస్తున్నట్లు తెలిసింది. వాహనం నీటిలో పడిందని సివిల్ పోలీసుల పరిధిలో ఉందని ఎక్సైజ్ అధికారులు తప్పించుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ అధికారులు చొరవ తీసుకుని ఉప్పునుంతల మండలంలో నడుస్తున్న అక్రమ నల్లబెల్లం రవాణాకు చెక్ పెట్టేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదుకై ప్రచారం నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 ప్రభాతవార్త:** నవంబర్ 26,27, డిసెంబర్ 3,4వ తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం క్యాంపెయిన్ లు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష తెలిపారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో సంబందిత అధికారులతో ప్రత్యేక ఓటరు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 26, 27, డిసెంబర్ 3,4వ తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్‌లలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌ఓ) లు సంబందిత పోలింగ్ కేంద్రానికి ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తప్పనిసరిగా ఆయా కేంద్రాలలో ప్లెక్సిలతో బీఎల్‌ఓ లు హాజరు కావాలని ఆమె ఆదేశించారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను గుర్తించి గరుడ యాప్ ద్వారా ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని ఆమె తెలిపారు. బిఎల్‌ఓ లు ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఒక్కో బిఎల్‌ఓ 30 నుండి 50 మంది నూతన ఓటర్ లను నమోదు చేయాలని ఆమె సూచించారు. జిల్లాలోని క్యాంపెయిన్ నిర్వహించే ప్రతి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు సందర్శిస్తారని ఆమె తెలిపారు. బిఎల్‌ఓ లు ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కగా ఓటరు నమోదు చేపట్టాలని, 100% నమోదు పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి, వనపర్తి తహసిల్దార్ రాజేందర్ గౌడ్, వివిధ మండలాల తహసిల్దార్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

# వెట్టిచాకిరి కార్మిక నిర్మూలన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

**వెట్టి కార్మిక వ్యవస్థపై గ్రామస్థాయిలో పూర్తి అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**మహబూబ్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త :** వెట్టి కార్మిక వ్యవస్థ లేకుండా అందిరికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అప్రమత్తంగా ఉంటే వెట్టి కార్మికులు ఉండరని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వెట్టి కార్మికుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెట్టి కార్మిక వ్యవస్థ నిర్మూనకు పటిష్టమైన చట్టాలను తీసుకువచ్చిందని, వారికి సత్వర న్యాయం చేకూర్చేందుకు గాను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను పునరుద్దరించడంతో పాటు, సబ్ డివిజనల్ స్థాయిలో ఆర్డీఓ ఛైర్మన్‌గా ఒక కమిటిని ఏర్పాటుచేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈచట్టం ప్రకారం ఎక్కడైనా వెట్టి కేసులు నమోదు అయితే బాధ్యులను అక్కడికక్కడే రిమాండ్ చేయడం, జైలుకు పంపడం వంటి అధికారాలు ఆర్డీఓకు కల్పించిందని తెలిపారు. జిల్లాలో వెట్టి కార్మికులు లేకుండా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసే వారితో పాటు, స్వచ్ఛంద సంస్థలు, మేస్త్రీలు అందరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేసే కూలీల విషయంలో అంతర్ రాష్ట్ర వెట్టి కార్మిక చట్టాలన్ని బాగా అమలు చేస్తున్నది, లేనిది పరిశీలించాలని తెలిపారు. వెట్టి కార్మిక నిర్మూలన చట్టం అమలులో వివిధ శాఖల సమన్వయం అవసరమని కలెక్టర్ అన్నారు. ఎక్కడైనా కూలీల విషయంలో బాండేజ్, అగ్రిమెంట్ ఉంటే తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటుక బట్టీలు, మైన్స్ ఉండే ప్రదేశాలలో వెట్టి కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉండడానికి ఆస్కారం ఉందని కార్మిక శాఖతో పాటు, జిల్లా విజిలెన్స్ అండ్



విజిలెన్స్ మానిటరింగ్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మానిటరింగ్ కమిటి సభ్యులు కూడా గ్రామాలలో తిరిగి పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు లేబర్, పోలీస్, రెవెన్యూతోపాటు, వెట్టి కార్మిక వ్యవస్థ ఉండేందుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో దాడులు నిర్వహించి ఎవరైనా వెట్టి కార్మికులు ఉన్నట్లయితే వారికి విముక్తి కల్పించాలని, అలాంటి వారికి పునరావాసం కింద ఆర్థిక సహాయంతో పాటు, మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 21 మంది వెట్టి కార్మికులను గుర్తించి వారిని వెట్టి నుంచి విముక్తులను చేయడమే కాకుండా, 15 మందికి ఆర్థిక సహాయం చెక్కులను అందజేసినట్లు తెలిపారు. వెట్టి నుంచి విముక్తి చేసిన కార్మికులను సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని, సాంఘిక సంక్షేమ శాఖ డిడి యాదయ్యను ఆదేశించారు. డిసెంబర్ 6న వెట్టికార్మిక వ్యవస్థపై జిల్లా కేంద్రంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించాలని, ఫిబ్రవరి 9న ర్యాలీతో పాటు, ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని కమిటి నిర్ణయించింది. వెట్టి కార్మికులు ఎక్కువగా గుర్తించిన పని ప్రదేశంలో వారి పిల్లల కోసం పది మంది వరకు ఉంటే మినిస్కూల్‌ను లేది మిని అంగన్‌వాడి కేంద్రాలను నెలకొల్పేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా వెట్టి కార్మికుల గుర్తింపు కోసం ముందుగా ఒక సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెట్టికార్మిక నిర్మూలన చట్టం చాలా ముఖ్యమైనదని, వెట్టి కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిచండం, పరిశ్రమలు, ఇటుకబట్టీలు తదితర చోట ఆపరేషన్ ముస్కాన్ చేపట్టి వారిని విముక్తి చేయడం వల్ల చాలా కేసులు తగ్గిపోయాయని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి షేర్వాన్ మాట్లాడుతూ మహిళ కార్మికులు పనిచేసే చోట వైద్య సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు ఇప్పించాలని, వారిపిల్లల కోసం ప్రత్యేకంగా మిని పాఠశాలలు, అంగన్‌వాడిలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, అదనపు ఎస్పీ రాములు, ఆర్డీఓ అనిల్‌కుమార్, కార్మికశాఖ డిప్యూటి కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, ఆర్డీఓ యాదయ్య, ఎల్‌డిఎం కె.భాస్కర్, ఏవిఓల ప్రతినిధులు గన్నోజు చంద్రశేఖర్, నర్మద, నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, తహసిల్దార్ పార్థసారథి హాజరయ్యారు.

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

### అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**దేవరకద్ర,నవంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మ వారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కా ర్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమం త్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకర శర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.


దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పరుగు పందెంలో ప్రతిభ చాటిన అప్పారెడ్డిపల్లి విద్యార్థి...

**ఖిల్లాఘణపురం,నవంబర్ 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న సాయి ఋత్విక్ జిల్లా కేంద్రంలో జరి గిన పరుగుపందెం పోటీలలో ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయు లు నవీన్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో 100 మీటర్లు, 300మీటర్లు పరుగు పందెం పోటీ విభాగాలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పరు గు పందెం పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు. మారు మూల గ్రామానికి చెందిన విద్యార్థి సాయి ఋత్విక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికావడం పట్ల సర్పంచ్ కృష్ణవేణి కృష్ణయ్య, గ్రామస్తులు అభి నందించారు.సాయి ఋత్విక్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు సూర్య సంజీవ్, విద్యార్థి తండ్రి పర్వతాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పతిభ చాటిన సాయిఋత్విక్ ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## ఏకాదశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,నవంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం దోకూర్‌లో శుక్రవారం జరిగిన దేవరకద్ర పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి త ండ్రి చిన్న హన్మిరెడ్డి ఏకాదశ దినకర్మకు ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి హాజం య్యారు. ఈ సందర్భంగా దివంత చిన్నహన్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఆల పరామర్శించారు. కార్యక్ర మంలో యంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షు డు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి కుర్వ శ్రీకాంత్‌యాదవ్,నాయ కులు హర్శవర్ధన్ రెడ్డి,ఉప్పరిసత్యం,కొండ శ్రీనివాస్‌రెడ్డి,ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దోకూర్‌లో ఏకాదశదినకర్మలో ఎమ్మెల్యే ఆల

## ఎన్‌వైకెఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్,నవంబరు 25 ప్రభాతవార్త :** నేడు స్థానిక ఎంవిఎస్ కళాశాల ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్రం వారి ఆధ్వర్యంలో మన రాజ్యాంగం మనకు గల హక్కు అనే అంశంపై రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎంవిఎస్ గవర్నమెంట్ డిగ్రీ, పిజి కళాశాలలో ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరితో భారత రాజ్యాంగంపై సదస్సును విద్యార్థులు, యువతీ, యువకులు, కళాశాల అధ్యాపకులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రతి యువత మన భారత రాజ్యాంగంపై ఖచ్చితమైన అవగాహన,బాధ్యతను కలిగి ఉండాలని జిల్లా యువజన అధికారి (ఎన్‌వైకెఎస్) కాట్రానాయక్ స్థానికంగా ఉన్న యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స పొందిన వ్యక్తి ఐక్యత ఆర్థికసాయం

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** మర్రిగుంత తాండ గ్రామ పంచాయతీలోని నెమలిగుండుతాండకు చెందిన రాంచందర్‌నాయక్ కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రాంచందర్‌నాయక్ ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా చెదురుపల్లి గ్రామ పంచాయతీలోని బొల్లిగుట్టతాండకు చెందిన నంద్యా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్‌లు వరలక్ష్మి పంతులనాయక్, శ్రీనునాయక్, పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో అంజయ్య, వెంకటేష్, జయరాం, దేవేందర్, మురళి, చందర్, సక్రు, ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, రమేష్‌నాయక్, కొండలు, జగన్, రాహుల్‌తో పాటు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండ సర్పంచ్ శ్రీను నాయక్ తల్లి ఇటీవల మృతి చెందారు. శ్రీనునాయక్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి శ్రీను నాయక్ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాంరెడ్డి, బొల్లిగుంతతాండకు చెందిన నంద్యనాయక్‌లు మృతి చెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించారు. చెర్కూర్ గ్రామానికి చెందిన రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కల్వకుర్తి 8వ వార్డు కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మి రాంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, సర్పంచ్ పెద్ది రామకృష్ణ, రాజశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.


రాంరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

# స్వచ్ఛ సర్వేక్షణ ఉత్తమ మున్సిపాలిటీగా కొత్తకోటకు అవార్డు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మున్సిపల్ పరిధిలో ఉన్న ఆస్థి పన్ను, నీటి పన్ను, వాణిజ్య లైసెన్సుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. డిసెంబర్ 15వ తేదీలోగా అన్ని పన్నులు వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. పన్నులు వసూలు చేసేందుకు బిల్ కలెక్టర్లను బృందాలుగా ఏర్పాటు చేసి ప్రతి రోజు పర్యవేక్షించాలని కమిషనర్‌లకు ఆయన సూచించారు. బిల్ కలెక్టర్ లు పని చేయని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 50% పన్నులు వసూలు చేసినట్లు, వసూలు కానీ పన్నులపై చర్యలు చేపట్టి 100% పన్నులు వసూలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ క్రీడాప్రాంగణాల స్థలాలకు సంబందించిన పూర్తి నివేదికల జాబితాను సమర్పించాలని, పురోగతి ఉన్న క్రీడా ప్రాంగణాలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన నర్సరీల నివేదికలు వెంటనే అందించాలని, లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల పై ప్రజల్లో అవగాహన కల్పించి, స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వనపర్తి విక్రమ్‌సింహా రెడ్డి, కొత్తకోట వెంకటేశ్వర్లు, పెబ్బేరు జాన్ కృపాకర్, అమరచింత కమిషనర్, ఆత్మకూరు కమిషనర్, బిల్ కలెక్టర్లు, పారిశుద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్


సమావేశానికి హాజరైన మున్సిపల్ కమిషనర్లు

### దళిత్ శోషన్ ముక్తి మంచ్ డీఎస్‌ఎం

## జాతీయ 3వ మహాసభలను జయప్రదం చేయండి

**వనపర్తి టౌన్,నవంబర్ 25 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత్ శోషన్ ముక్తి మంచ్ డిఎస్ఎం జాతీయ 3వ మహాసభల కరపత్రాలను స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ మాట్లాడుతూ కెవిపిఎస్ జాతీయ సంఘమైన డిఎస్ఎంఎం యొక్క జాతీయ 3వ సభలు బీహార్‌లోని బేగు సరాయి పట్టణంలో డిసెంబర్ 3,4,5వ తేదీలలో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత 4ఏళ్ల కాలంలో జరిగిన దళజతుల ఆర్థిక సమాజిక అభివృద్ధి పరిణామాలపై విశ్లేషించి రాబోయే కాలంలో దళజతుల యొక్క సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అంశాలను చర్చించనున్నట్లు తెలిపారు. దేశంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని కుల వివక్ష అంటరానితనం, ఆహారం, కులాంతర వివాహాల పేరులతో దాడులు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. పాలకుల ఆర్థిక విధానాల ఫలితంగా దళితులలో నిరుద్యోగం పెరుగుతున్నదని ఉపాధి లేక భూమి లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారని అన్నారు. రాజ్యాంగం పై దాడి ముమ్మరం చేశారని, దానిని కాపాడుకోవలసిన అవసరం అందరిపై ఉందని అన్నారు. ఈ మహాసభలలో రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ స్థలతో పాటు భూమి ఉపాధి, నిరుద్యోగం, సామాజిక న్యాయం, కులాంతర వివాహాలు, చట్టాలు, వారి హక్కుల పై చర్చించి సమగ్రమైన విధానాన్ని రూపొందించి రాబోయే కాలంలో ప్రభుత్వం వాటిని అమలు చేసే విధంగా పోరాటాలు ఉంటాయని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యాక్షులు గద్వాల కృష్ణ, ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, డిఎస్‌పి నాయకులు ఆది, వెంకటేష్,మూర్తి, యూటీఎఫ్ జిల్లా నాయకులు వెంకటేష్, తిమ్మప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, బీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరిగిరి మన్యం, పీఆర్‌టీయు నాయకులు రమేష్, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.


మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

## వాల్మీకి బోయలను తిరిగి ఎస్టీ జాబితాలో పునరుద్దరించాలి..

### వాల్మీకి బోయలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలి..

**వనపర్తిటౌన్,నవంబర్ 25 ప్రభాతవార్త:** వనపర్తి పట్ణ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం 16వ రోజు వాల్మీకుల నిరాహార దీక్ష వనపర్తిలో భాగంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ ఐక్య కార్యచరణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాల్మీకి బోయలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వాల్మీకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో వాల్మీకి బోయల ఓట్లు 34వేలు ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చెల్లప్ప కమిటీని వేసి నేటికీ 7ఏళ్ల కాలయాపన అని అన్నారు. వచ్చె నెల మొదటి వారంలో జరిగే అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరిన నిరాహార వీక్షపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా వాల్మీకులను కొత్తగా ఎస్టీ జాబితాలో చేర్చమని అడగటం లేదని 1956కు ముందు వాల్మీకి బోయలు ఎస్టీ జాబిఇతాలో ఉండేవారని రాజకీయ నాయకులు నీలం సంజీవరెడ్డి దుర్మార్గుడు వల్ల కక్షసాధింపు వలన వాల్మీకులు బీసీ-ఏ గా గుర్తించబడి వెనకబాటుతనానికి, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరుడుదాం. ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో నాయకుల టీకె కురుమన్న, డి.నారాన, వేణుగోపాల్, రామ్మూర్తి నాయుడు, మండ్ల దేవన్న నాయుడు, నీల స్వామి, హరిశంకర్ నాయుడు, రాష్ట్ర మార్క్ ఫ్రెండ్ విజయ్ కుమార్, సింగోటం నాయుడు, బోయ మురళి, బాలస్వామి నాయుడు, రవి కుమార్, ఎర్ర రవి, పిక్కిలి బాలరాజు, నాగవరం రామస్వామి, రేగి రాములు, సాయిరాం, నల్ల పోతుల వెంకటేష్, సత్యం, విజయ్, ఎద్దుల రవి, చిన్న రాములు, వేణు, శివకుమార్, ఎద్దుల రాజు, సునీల్, వాల్మీకి బాలరాజు, కృష్ణ, కేశవులు, శ్రీధర్, మల్లెల శ్రీను, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నిరసన దీక్షలో పాల్గొన్న వాల్మీకి నాయకులు

## 5 నుండి చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

**దేవరకద్ర,నవంబరు 25 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవంకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వచ్చేనెల డిసెంబరు 5నుండి 10వరకు జరుగనున్నాయి. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన రథోత్సవం 8న జరుగనుంది. దీని కిగాను నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానానికి కొన్ని వందల ఏళ్ళ చరిత్ర ఉంది. ఇట్టి ఉత్సవాల మొదటిరోజు ధ్వజారోహణం.పంచామృ తాభిషేకం, అలంకరణ,పవమానహోమం,హంసవాహనసేవ కార్యక్రమాలు జరుగనున్నాయి. అలాగే 6న శ్రీనివాసకళ్యాణం,పల్లకిసేవ,7న ప్రభోత్సవం,8న గరుడవాహనసేవతో పాటు అర్ధరాత్రి స్వామివారి రథోత్సవం,9న అవభృదస్నానం,పల్లకిసేవ,10న పంచామృతాభిషేకంతో పాటు పల్లకిసేవ కార్యక్రమాలు జరుగనున్నాయి. కావున ఈ ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్ కోరారు. పవిత్రతను దృష్టిలో పెట్టుకొని పారిశుధ్యం విషయంలో భక్తులు దేవస్థానానికి సహకరించాలని వారు కోరారు. ఈ ఉత్సవాలకు జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు స్వామిదర్శనానికి చిన్నరాజమూర్‌కు అధికసంఖ్యలో తరలివస్తారు.


చిన్నరాజమూర్‌లోని ఆంజనేయస్వామి దేవస్థానం

## మల్కిమియాన్‌పల్లి కత్వను పరిశీలించిన నీటి పారుదలశాఖ అధికారులు..

**ఖిల్లాఘణపురం,నవంబర్ 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కిమియాన్‌పల్లి గ్రామ శివారులో ఉన్న కత్వ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసం కాగా శుక్రవారం నీటి పారుదల శాఖ అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పరిశీలించారు. గణప సముద్రం చెరువులోకి నీటిని పంపడానికి పిల్లి వాగుకు కత్వను నిర్మించి తద్వారా భోజ వాగు గుండా ఘణప సముద్రం చెరువు నింపడానికి గతంలో అధికారులు పనులు చేపట్టారు. ఈ ఏడాది భారీ వర్షాలు కురవడంతో పాటు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల అయ్యే నీటితో వరద నీరు భారీగా చేరుకోవడంతో కత్వ పూర్తిగా కొట్టుకుపోయి ధ్వంసం అయినట్లు తెలిపారు. కత్వ పరిసరాలలోని పంట భూములు కోతకు గురికావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మల్కిమియాన్‌పల్లి రైతులు భూములు కోతకు గురి అవుతున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి ఆదేశాల మేరకు ధ్వంసం అయిన కత్వను పరిశీలించినట్లు అధికారులు వివరించారు. కత్వ పున:నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. త్వరలోనే మంత్రి నిరంజన్ రెడ్డి ధ్వంసమైన కత్వలను పరిశీలిస్తారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నరేందర్ రెడ్డి, మండల ఏఈ శంకర్, రైతులు సాయిలు, బుచ్చిరెడ్డి, కర్రెన్న, చెన్నయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.


ధ్వంసమైన కత్వను పరిశీలిస్తున్న నీటి పారుదలశాఖ అధికారులు

## ఆపదలో ఆదుకుంటున్న ఆపద్బాందువుడు గ్రామ సర్పంచ్ ధ్యాప నిఖిల్‌రెడ్డి

**ఊర్కొండ, నవంబర 25, ప్రభాతవార్త:** మండలంలో ఎంత మంది ప్రజా నాయకులు ఉన్న... తనదైన శైలిలో ప్రజల్లో మమేకమవుతూ ఎక్కడ ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి భరో సానిస్తున్నారని డీఎన్ఆర్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం మండ లంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన బిజనపల్లి బాలయ్య అనా రోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి తక్షణ సహాయం క్రింద రూ.5వేలు సమ కూర్చగా... డీఎన్ఆర్ యువసేన సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి డీఎన్ఆర్ అందించిన ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కవిత, రుక్మారెడ్డి, అలివేల, ఈదమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తయ్య, చిదిరే విశ్వనాథం, భీరయ్య, చంద్రశేఖర్, మాధవరెడ్డి, దాసరి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న డీఎన్ఆర్ యువసేన సభ్యులు

### 7న ఆయకట్టుకు

## కోయిల్‌సాగర్ నీటివిడుదల

**మొదటిపేజీ తరువాయి భాగం...**

10 రోజులు ఆన్,10రోజులు ఆఫ్ పద్ధతిలో ఈ నీటిని విడుదల చేస్తామన్నారు. కావున దేవరకద్ర,చిన్నచింతకుంట,ధన్వాడ,మరికల్ మండలాల రైతులు పంటలు వేసుకోవడానికి విత్తనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వరి పంటను రైతులు వేసుకోరాదన్నారు. వరిపంటకు సాగునీటిని అందించలేమన్నారు. సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈఈ ప్రతాప్‌సింగ్ సూచించారు.

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు..

## తొలిమెట్టు మనఊరు మనబడి..!


మన ఊరు మనబడి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం...**

అందించాలని, ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్య ప్రణాళికను తయారు చేసుకుని బోధించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపితేనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతాయని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయలు టీచింగ్, లెర్నింగ్‌కు సంబంధించిన బోధనోపకరణలు, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని కెజిబివి ఎస్ఓను కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం, నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటిని మన ఊరు మనబడి పనులు పక్షంలోగా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి, జీఈసిఓ పద్మ నళిని, ఎంఈఓ వెంకటయ్య, ఎంపిపి నర్సప్ప, జడ్పీటిసి లావణ్య, రాములు, ఏఈ రఘునందన్,ఎంపిడిఓ విజయలక్ష్మి, ఇంఛార్జి తహసిల్దార్ రవికుమార్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదుపై

## పత్యేక ప్రచార కార్యక్రమాలు

**మొదటి పేజీ తరువాయి భాగం...**

తప్పిపోకుండా చూసుకోవాలని, ఒకవేళ లేనట్లయితే వారి పేర్లు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లాటిట్యూడ్, లాంగిట్యూడ్‌లను తప్పనిసరిగా క్యాప్చర్ చేయాలని, సూపర్‌వైజర్లు ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి సూపర్‌వైజర్ వారి పరిధిలో కనీసం 10 శాతం పోలింగ్ కేంద్రాలను సందర్శించి ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని, అలాగే ఈఆర్ఓ వారి పరిధిలో ఉన్న 10 పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి అర్హత ఉన్న వారందరూ ఓటరు జాబితాలో నమోదయింది లేనిది పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారికి నివేది సమర్పించాలని ఆదేశించారు. పిఎస్‌డి, డిఎస్‌సి, లాజికల్ ఎర్రర్స్ జాబితాలను ఇంటింటికి తిరిగి పరిశీలించిన మీదటే సూపర్‌వైజర్లు నివేదిక సమర్పించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.

### ఎంబీబీఎస్ సీటు

## సాధించిన వెల్దండ విద్యార్థి...

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రుద్రాక్షల కృష్ణయ్య కుమార్తె ఝాన్సీ ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఎస్టీ క్యాటగిరిలో 315వ ర్యాంక్ సాధించి హైదరాబాద్‌లోని టెక్నో మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో సీటు సంపాదించింది. ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఝాన్సీని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.


ఝాన్సీ

## క్రీడల్లో సత్తా చాటిన మోడల్ విద్యార్థులు



**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని తమ సత్తాను చాటారు. 6వ తరగతికి చెందిన మౌనిక 600 మీటర్ల రన్నింగ్‌లో, రాంచందర్ 300 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానంలో నిలిచి విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పల మౌనిక, రాంచందర్‌లను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ, ఉపాధ్యాయురాలు తిర్మన్‌దాస్ చంద్రకళనాగరాజుగౌడ్, పీఈటీ రవీందర్ తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగం నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాత్ర కీలకమైనది


భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 25 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం నందిహిల్స్‌లోని ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మెన్‌గా పని చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ భారతీయుల సార్వజనీనవయోజన ఓటు హక్కును పొందటంలో కీలక పాత్ర పోషించిరని, భారతదేశంలోని చారిత్రాత్మకంగా వెనకబడిన వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందడానికి, పౌరసత్వం పొందడానికి ఓటు హక్కు అతి ముఖ్యమైన మర్గంగా అంబేద్కర్ తెలిపారని అన్నారు. విదేశీ విద్యకు అంబేద్కర్ స్కాలర్ షిప్ కింద రూ.20లక్షలు అందిస్తుందని రాబోయే రెండు సంవత్సరాలలో భారత్ లో నిరుద్యోగం ఉండదని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జనజ్వాల రాధాకృష్ణ, కె.నారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌ప్రసాద్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే


కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే సమావేశంలో డా.సాయినాథ్, డా.సంతోషిరాణి

**వనపర్తి టౌన్,నవంబర్ 25 ప్రభాతవార్త:** కుష్టువ్యాధి ముఖ్యంగా చర్మనికి, నరాలకి సోకుతుందని జిల్లా లెప్రసీ ప్రోగ్రాం అధికారి డా.సాయినాథ్ రెడ్డి అన్నారు. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చునని ఈ వ్యాధికి వయస్సుతో సంబంధం లేదని ఏ వయసు వారికైనా కుష్టువ్యాధి రావచ్చని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ కుటుంబ సంక్షేమ కార్యాలయం నుండి డా.సంతోషిరాణి ప్రోగ్రాం అధికారితో ఆయన సమావేశం అయ్యారు. కుష్టు వ్యాధి వంశపారంపర్యం కాదని శాపం పాపం అంతకన్నా కాదని ఆయన తెలిపారు. కుష్టువ్యాధి మచ్చలు, సహజ చర్మం పై రంగు కంటె తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటుందని కుష్టు వ్యాధి సోకిన వారికి మచ్చల పై స్పర్శ ఉండదని నొప్పి ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వచ్చెనెల 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు లెప్రసీ సర్వే చేయాలని కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి లెవల్ లో ఒక ఆశా కార్యకర్త, ఒక వాలంటరీ వర్కర్ రోజుకు 15 నుండి 20 గృహాలు సందర్శించి చర్మం మీద మచ్చలు, స్పర్శ లేని వారిని గుర్తించి ప్రదామిక ఆరోగ్య కేంద్రాలకు పేషెంట్లను పంపిస్తే ఉచితంగా మందులు ఇస్తారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.పరిమళ, డా.జోషి, డిపీఎమ్‌ఓ లు జె.మధు పాల్గొన్నారు.

## ఆర్‌బీఐ జాతీయ సమగ్ర అవగాహన సదస్సు


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25 ప్రభాతవార్త:** వనపర్తిలోని బ్లాజమ్స్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని అతి ముఖ్యమైన ఆర్థిక సంస్థలలో ఒకటిది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు అని అన్నారు. ఇది అన్ని వాణిజ్య బ్యాంకుల మాతృ సంస్థ లాంటిదని, డబ్బును పంపిణీ చేయడం నుండి డబ్బును నియంత్రించడం వరకు మన దేశంలో డబ్బుకు సంబందించిన ప్రతిదాన్ని నియంత్రిస్తుందని, క్రమం తప్పకుండా మీ పాస్‌వర్డ్ లను మార్చుకోవాలని, ఖచ్చితంగా ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. అదే సమయంలో బ్యాంక్ ఖాతాలలోఏ మొబైల్ నెంబర్ అప్డేట్ ఉంచుకోవాలని, తద్వారా వన్‌టైమ్ పాస్‌వర్డ్ పొందడంలో ఇబ్బంది ఉండదని అలాగే ఎవరైనా మీ ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అయితే మీరు వెంటనే దాని గురించి తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలనిఅలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ మీ పాస్‌వర్డ్ ను ఎవరికి వెల్లడించవద్దని సూచించారు. ఏ బ్యాంక్ ఉద్యోగి మిమ్మల్ని పాస్‌వర్డ్ లేదా ఓటీపీ సమాచారాన్ని అడగరని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్‌ఇమ్రాన్, బ్యాంకు ఉద్యోగులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించుకోవాలి



**పెబ్బేరు,నవంబర్ 25 ప్రభాతవార్త:** మొక్కలను సంరక్షించుకోవాలని జిల్లా సంక్షేమ, మండల ప్రత్యేక అధికారి పుష్పలత అన్నారు. శుక్రవారం వాటరింగ్ డే సందర్భంగా మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో చెట్టు చెట్టుకు నీరు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనం, శెగ్రిగేషన్ షెడ్, గ్రామంలో సైడు కాలువలు, శానిటేషన్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ అక్కల స్వాతి, ప్రభాకర్‌గౌడ్, ఉపసర్పంచ్ మద్దిలేటి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి రేణుక, టీ.ఏ నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

## రైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్

**కల్వకుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ రైతు కష్టం తెలిసిన వ్యక్తి కావడంతోనే అన్నదాతకు వెన్నుదండుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో పీఎసీఎస్ సహకార కేంద్ర సహకారంతో రైతు వేదిక భవన్‌లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, కల్వకుర్తి మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీఏసీఎస్ చైర్మన తలసాని జనార్ధన్‌రెడ్డి, వెల్దండ జెడ్పీటీసీ ధ్యావ విజితారెడ్డి, కల్వకుర్తి ఎంపీపీ మనోహర్ చెన్నకేశవులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్‌లు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ సంస్థలకు తెలంగాణ పుట్టినిల్లుగా నిలుస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ రూ.35వేల కోట్లను తీసుకొచ్చి రైతులు పండించిన చివరి పంట వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తాండ్ర గ్రామ సర్పంచ్ బొల్లె సుశీల ఈశ్వరయ్య, వైస్ చైర్మన్ షాహేద్,కౌన్సిలర్ సూర్యప్రకాష్‌రావు,బాలునాయక్,నాయకులుశ్రీనివాస్,సైదులు ఉన్నారు.



# బడుగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఘనత తెలంగాణ సర్కార్‌ది

### -రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్

**కల్వకుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:** సీమాంధ్ర పాలనలో తెలంగాణ ప్రజానీకం మెరుగైన వైద్యం కోసం ఎదురు చూసేవాళ్లం. ఆ రోజులు మారాయి... నేడు సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సారథ్యంలో పేదలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య అందుతుందని తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిని ఆయనను సందర్శించి ఆసుపత్రిలోని పలు వార్డుల్లో తిరిగి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఉచితంగా అన్ని రకాల మందులు ఇవ్వాలని సూచించారు.ఏ రోగికైనా ఒక్క మందు, గోళికు బయట వెళ్లకూడదని, అన్ని ఆసుపత్రిలోనే అందుబాటులో ఉంచాలన్నారు. శానిటేషన్ సిబ్బందికి సకాలంలో జీతాలు అందేలా చూడాలన్నారు. అనుమతి ఉన్నంత మేరకు శానిటేషన్ సిబ్బందిని


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్


ఆసుపత్రి ఆవరణలో పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్



నియమించుకోవాలని ఆసుపత్రి సూపర్‌వైజర్‌కు సూచించారు. డెంగ్యూ పరీక్షలు ఆసుపత్రిలో ఎందుకు చేయడం లేదని ల్యాబ్ సిబ్బందిని ప్రశ్నించారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఓ బాలింత తమ బిడ్డకు పసిరికల పరీక్షలు చేయమంటే చేయకుండా తిప్పారని చైర్మన్ శ్రీనివాస్ దృష్టికి తీసుకొని రాగా అందుకు చైర్మన్ ల్యాబ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు వైద్య సేవలను అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శమన్నారు. ప్రభుత్వాసుపత్రులకు పూర్తి స్థాయిలో పేదలు వస్తారని, కాన్పులకు వచ్చే రోగుల నుంచి రూ.1500లు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, డబ్బులు వసూల్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి, ఆమనగల్లు ఆసుపత్రుల పెంపు గురించి తన దృష్టికి తీసుకొచ్చారని, కల్వకుర్తి ఆసుపత్రిలో యోగా సెంటర్, బ్లడ్ బ్యాంక్, మార్చురీ ఆధునీకరణ, దయాలసిస్ కేంద్రం తదితర అంశాలపై చర్చించారని, త్వరలో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, సీఎం కేసీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి దేశ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్ చంద్ర, కల్వకుర్తి ఆసుపత్రి వైద్యులు స్వర్ణలత,యశోదబాయి, విష్ణు, సందీప్, పాండు రంగ, జానకిరామ్, స్వప్న, సిబ్బంది జాయిమెర్సీ, సునిత, హెల్త్ కౌన్సిలర్ రమేష్, ఐసీటీసీ కౌన్సిలర్స్ లింగయ్య, ల్యాబ్ సిబ్బంది సత్యం,సాయిబాబు, ఎక్స్‌రే సిబ్బంది శ్రీకాంత్, సిబ్బంది రాజశేఖర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# గిరిజన తండాలలో వెలగనున్న హైమాస్ట్ లైట్లు

**ఖిల్లాఘణపురం,నవంబర్ 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గిరిజన గ్రామ పంచాయితీలలోని ప్రధాన కూడలిలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు శుక్రవారం ఎంపీపీ కృష్ణా నాయక్ తెలిపారు. మండల పరిధిలోని కర్నెతాండా, దొంతికుంట తాండా, కుంట ముందరి తాండా, వెనకి తాండా, ముందరి తాండా, బక్క తాండ, కోతుల కుంట తాండ, రుక్కనపల్లి తాండాలలో హైమాస్ట్ లైట్లు వెలగనున్నాయని తాండాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. మండల పరిధిలో 40 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. 23 హైమాస్ట్ లైట్లకు అనుమతులు లభించాయని మరో 17 హైమాస్ట్ లైట్లకు ప్రతిపాదనలు సిద్దం చేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని అన్నారు. 2వ విడతలో మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం కుమ్మరి గేరి ఆంజనేయస్వామి ఆలయం, మండల పరిషత్ కార్యాలయం, కస్తూర్భా పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల ఆవరణలలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. నాడు గిరిజన తాండాలు చీకటిలో ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గిరిజన తాండాలలో వెలుగులు నింపుతున్న సీఎం కేసీఆర్ కు, మంత్రి నిరంజన్‌రెడ్డికి గిరిజనులు రుణపడి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలలో కన్నులు మిరుమిట్లు గొలిపేలా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి గ్రామాలకు కొత్త శోభ అందిస్తామని ఆకాంక్షించారు. మండలంలోని గ్రామాలు అభివృద్ధి పొందుతున్నాయని వివరించారు. ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు డా.వెంకటరమణ, పీనానాయక్, నరేష్ నాయక్, రాజు నాయక్, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, రవి నాయక్, మణ్యం పాల్గొన్నారు.


సర్పంచులతో సమావేశమైన ఎంపీపీ కృష్ణా నాయక్

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

### సీఐటీయు అఖిల భారత ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు

**కొత్తకోట,నవంబర్ 25 ప్రభాతవార్త:** కార్మికుల శ్రమ దోపిడి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలె కుట్రలు పన్నుతున్నాయని, కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయు అచల భారత ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు అన్నారు. కొత్తకోట గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఐటీయు జిల్లా మహాసభల సందర్భంగా శుక్రవారం కార్మికులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఐటీయు అచల భారత ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ దేశంలోని కార్మికుల పట్ల కక్ష సాధింపు పనులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. పేదలపై భారం మోపుతూ పెద్దలకు వరాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు 1926లో, సమ్మె చేసుకునే హక్కు 1947లో వచ్చాయని అన్నారు. హక్కులను అనుకూలంగా చట్టాలు తీసుకురావడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు భారతదేశ ప్రజలు తమ పన్నుల ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుంటే నేడు రైల్వేలను, బ్యాంకులను, రోడ్లను, రావణా వ్యవస్థలను, విమానాశ్రమా లను, ఓడరేవులను ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పడం జరుగుతుందని విమర్శించారు. అంతకు ముందు ర్యాలీ సందర్భంగా ప్రజానాట్య మండలి వారు డప్పులతో రోడ్ల వెంట కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని అంటూ నినాదాలు మారుమోగాయి. కార్యక్రమంలో సీఐటీయు జిలా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు నిక్సన్, వివిధ మండలాల నుండి వచ్చిన అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.


కొత్తకోటలో సీఐటీయు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రతి ఆరు నెలలకు ఒక సారి విధిగా రక్తదానం చేయాలి

● ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి.చంద్రశేఖర్


రక్తదానం చేస్తున్న మోజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు

**కొత్తకోట,నవంబర్ 25 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల సమీపంలో గల కొండాలక్ష్మణ్ ఉద్యాన కళాశాల సౌజన్యంలో జాతీయ సేవా పథకం యూనిట్-1,2 ఆధ్వర్యంలో కొత్తకోట మండలం పాలెం గ్రామంలో శుక్రవారం రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులతో పాటు కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ మనం ఇచ్చే రక్తం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానంగా అవుతుందని, ప్రతి మనిషి కనీసం ఆరు నెలలకు ఒక సారైనా రక్తదానం చేయాలని అన్నారు. రక్తదానం చేయడం వలన ఐరన్‌శాతం రక్తంలో అధిక మోతాదులో ఉండడకుండా చూసుకోవడంతో పాటు గుండెకు సంబందించిన రోగాల నుండి కాపాడుకోవచ్చునని అన్నారు. రక్తాన్ని ఇవ్వడం వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని రక్తదానం చేసి ఆదర్శం కావాలని అన్నారు. కార్యక్రమంలో టీబీవీ రాణి, కొత్తకోట మెడికలన ఆఫీసర్ శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది, ఏఈఓ నందకిషోర్, గ్రామ యువకులు, రైతులు,కళాశాల విద్యార్థులు ఉమ,శిరీష,ఝాన్సీరాణి, నరేష్, వైష్ణవి, రిషి, కునాల్‌రాజ్, హర్షిత, తదితరులు ఉన్నారు.


రక్తదానం చేసిన విద్యార్థులకు మెమొంటోలు అందజేస్తున్న రెడ్‌క్రాస్ వైద్య బృందం

# ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను బ్రతికించుకోవాలి

● ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,నవంబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుతుంది హరితహారంలో నాటిన మొక్కలను బ్రతికించుకునే బాధ్యత అందరికి ఉందని ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ముందరి తాండాల్లో చెట్టు చెట్టు నీరు కార్యక్రమంలో ఎంపీపీ మేఘారెడ్డి పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీరు పట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలకు నీరుపట్టి బ్రతికించుకోవాలని అన్నారు. మొక్కలు చెట్టు తయారై చెట్ల వలన మనకు ఎన్నో లాభాలు ఉంటాయని అన్నారు. మనుషులకు, జంతువులకు, పక్షులకు ఆక్సిజన్ ఇవ్వడంతో పాటు ప్రశాంత వాతావరణం వర్షాలు పడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా హరితహారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. అడవులు, గ్రామాలు ఎక్కడ చూసినా పచ్చదనం కనపడుతుందని మంచి వాతావరణం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీఓ అఫ్జలుద్దీన్, సర్పంచ్ జయంతి భర్త శంకర్ నాయక్, పంచాయితీ కార్యదర్శి మహేష్, గ్రామ పారిశుధ్య సభ్యులు రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


ముందరి తండాలో చెట్టు చెట్టు నీరు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మేఘారెడ్డి

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం


రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర 25, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటికి చెందిన కిరణ్ అతని కుమార్తె రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కిరణ్‌తో పాటు అతని కుమార్తెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు కిరణ్‌కు అందించారు. కార్యక్రమంలో ప్రైవేటు ఉపాధ్యాయులు ఆంటోని, అష్రఫ్, శ్రీనివాసులు, ఎం.ఏ.ఖలీల్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్,హసన్,షఫీ,శేఖర్, హరీష్‌రెడ్డి, రాజు ఉన్నారు.

## నేడు కొత్తకోటలో టీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం

**కొత్తకోట,నవంబర్ 25 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ దేవాలయం ప్రాంగణంలో శనివారం టీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లె బాలకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశం మేరకు ఉదయం 10గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు కావున మండలంలోని ముఖ్య కార్యకర్తలు అందరు హాజరు కావాలని ఆయన కోరారు.

## టీబీ పేషెంట్లకు అండగా నిలిచిన మాదంశెట్టి పాండు



**మదనాపురం,నవంబర్ 25 ప్రభాతవార్త:** మదనాపురం మండలంలోని 15మంది టీబీ పేషెంట్లకు పోషకాహారం కోసం ప్రతి నెల దాదాపు రూ.10వేలు, సరుకులు ఇవ్వడానికి మాదంశెట్టి పాండురంగ, మాదంశెట్టి భాను ప్రకాష్ ముందుకు వచ్చి మొదటి నెల సరుకులు శుక్రవారం మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి అధికారి డా.సాయినాథ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వై.రామ్ నారాయణ, శ్రీవాసురెడ్డి, డా.ఉమ,రవీందర్‌గౌడ్, మాదంశెట్టి శ్యామలమ్మ, మాదంశెట్టి లక్ష్మీ శ్రీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ లేఅవుట్లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలి



**వనపర్తి టౌన్,నవంబర్ 25 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ లే అవుట్లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని రియల్ ఎస్టేట్ అసోసియేషన్, డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ క్రిస్టఫార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్, బి.పరుశురాం, జహాంగీర్, బి.సతీష్, హరీష్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా గతంలో చేసిన లేఅవుట్లలో రిజిస్ట్రేషన్ ప్రభుత్వం నిలుపుదల చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రిజిస్ట్రేషన్ చేయడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు కుమారస్వామి, కృష్ణగౌడ్, వి.మహేష్, శివ, కిషోర్, రమేష్, ఇంతియాజ్, రాము, వెంకటేష్, పాల్గొన్నారు.

## పురపాలక అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి కేటీఆర్

**కల్వకుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:** యావత్ భారతదేశంలో పురపాలన, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి కేటీఆర్‌ను పేర్కొనడం గర్వంగా ఉందని రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ చాంబర్ కార్యదర్శి ఎద్మ సత్యం అన్నారు. తెలంగాణ మున్సిపాలిటిలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయనడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులే నిదర్శనమని అన్నారు. ఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 అవార్డులు అందుకున్న మున్సిపల్ చైర్మన్లను చాంబర్ తరుపున ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ చాంబర్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ రాజువెన్‌రెడ్డి అధ్యక్షతన కార్యదర్శి ఎద్మ సత్యం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ల చాంబర్ కార్యదర్శి ఎద్మ సత్యం మాట్లాడుతూ పురపాలక మంత్రి కేటీఆర్ ప్రత్యేక కృషితో తెలంగాణ మున్సిపాలిటిలు స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డులో సాధనలో దేశంలోనే అగ్ర భాగన నిలిచాయన్నారు. మన రాష్ట్రం 26 పురస్కారాలు అందుకోవడంలో కేటీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ల చాంబర్ చైర్మన్ రాజువెన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, రజిత, మంజుల, అనురాధ, జమున, కరుణ, జయిబాబు తదితరులు ఉన్నారు.



చైర్మన్లను సన్మానిస్తున్న దృశ్యం

## ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపు నిర్వహణ: జిల్లా కలెక్టర్

**నారాయణపేట,నవంబరు25 ప్రభాతవార్త :** 2023 జనవరి ఒకటి నాటికి 18 సంవత్స రాల వయస్సు పూర్తి అవుతున్న ప్రతియు వత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 26,7వ తేదీన అదేవిధంగా డిసెంబర్ 3,4 తేదీల్లో ప్రతి పోలింగ్ బూత్‌లో బిఎల్‌ఓలు ఉండి ఓటరు నమోదు కార్యక్రమం చేపడతారని తెలియజేశారు. ఓటరు నమోదుకు తమ సమీపంలోని పోలింగ్ స్టేషన్‌కు తగిన ధృవపత్రాలతో వెళ్లి వయస్సు నిర్ధారించే ధృవపత్రాలు, ఆధార్, ఫొటో వంటివి తీసుకువెళ్లి ఫారం 6 తీసుకుని పూరించి బిఎల్ ఓకు ఇచ్చేయాలని తెలిపారు. జనవరి ఒకటి 2023 తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న వారు ఇప్పటికే 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారు దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక క్యాంపె యిన్ రోజుల్లో బిఎల్‌ఓలు ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5గం.లవరకు అందుబాటులో ఉంటారన్నారు. ఓటరు నమోదుకు ఆన్‌లైన్ ద్వారా కాని ఫారం 6 ద్వారా కానీ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చన్నారు. జాబితాలో మార్పు చేర్పులు, చనిపోయిన ఓటర్ల పేర్ల తొలగింపు, పోలింగ్ స్టేషన్ మార్పు వంటివి సైతం ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండ సర్పంచ్ శ్రీనునాయక్ తల్లి ఇటీవల మృతి చెందారు. శ్రీనునాయక్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి శ్రీను నాయక్ తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాంరెడ్డి, బొల్లిగుంతతాండకు చెందిన నంద్యానాయక్‌లు మృతి చెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించారు. చెర్కూర్ గ్రామానికి చెందిన రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి 8వ వార్డు కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మి రాంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గోళి సురేందర్‌రెడ్డి, సర్పంచ్ పెద్ది రామకృష్ణ, రాజశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.5లక్షలు మంజూరు

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎంపీ పోతుగంటి రాములు తన నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ కాపీని శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు జీ.శ్రీనివాస్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు రాధకిషన్‌గౌడ్‌లకు అందించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ రాములుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న ఎంపీ రాములు

## జిల్లా స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ

**కల్వకుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో జిల్లాలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో ఆటల పోటీల్లో పాల్గొన్నారు. కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న కాంపల్లి వర్ణ లాంగ్‌జంప్‌లో జిల్లా స్థాయి మొదటి బహుమతిని గెలుచుకున్నది. జిల్లా స్థాయి 300 మీటర్ల రన్నింగ్ పోటీల్లో శ్రీనిధి రెండవ బహుమతితో రెండవ స్థానంలో నిలిచింది. విద్యార్థులు వచ్చే నెలలో గచ్చిబోలి హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబర్చడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్యగౌడ్, తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, విద్యార్థులు తల్లిదండ్రులు రాములు, లక్ష్మయ్య, పాఠశాల బృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన వెల్దండ విద్యార్థి

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రుద్రాక్షల కృష్ణయ్య కుమార్తె ఝాన్సీ ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఎస్టీ క్యాటగిరిలో 315వ ర్యాంక్ సాధించి హైదరాబాదలోని టెక్నో మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో సీటు సంపాదించింది. ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఝాన్సీని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## క్రీడల్లో సత్తా చాటిన మోడల్ విద్యార్థులు

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని తమ సత్తాను చాటారు. 6వ తరగతికి చెందిన మౌనిక 600 మీటర్ల రన్నింగ్‌లో, రాంచందర్ 300 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానంలో నిలిచి విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పల మౌనిక, రాంచందర్‌లను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ, ఉపాధ్యాయురాలు తిర్మన్‌దాస్ చంద్రకళనాగరాజుగౌడ్, పీఈటీ రవీందర్ తదితరులు ఉన్నారు.



## చిన్న పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**మహబూబ్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** మహిళలు వివిధ రంగాలో ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్ సూచించారు. శుక్రవారం ఐసిడిఎస్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలోని మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు, ఓబిఎస్‌కు వస్తువుల తయారీ, మార్కెటింగ్, ప్యాకింగ్, వ్యాపార అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఏవైనా చిన్నచిన్న వ్యాపారాలను ప్రారంభించి, అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల సభ్యులు నూతన ఆలోచనలతో కొత్త కొత్త వస్తువులను తయారు చేయడం, ఆహార పదార్థాలను తయారు చేయడం వంటి తదితర రంగాలను ఎంచుకోవాలని ఆయన అన్నారు.వస్తువుల తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్ వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు విక్రమ్ సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, జాన్ కృపాకర్, రమేష్, మెప్మా ఉద్యోగులు, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, మహిళా సంఘాల సభ్యులు, డిఎంసి, టిఎంసిలు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఓటరు ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్ పకడ్బందీగా నిర్వహించాలి

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**నారాయణపేట,నవంబరు 25 ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నవంబర్ 26,27 డిసెంబర్ నెలలో 3,4 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్ పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు బాధ్యతలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లాకలెక్టర్లు, ఆర్డీఓలు, తహసిల్దార్‌లతో జూమ్‌మీటింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. 2023 ఎన్నికల సంవత్సరం అయినందున 18సంవత్సరాల వయస్సు పూర్తయిన ప్రతి యువతకు, ప్రతి వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లు ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలోపేరు నమోదు చేయించేందుకు ఈ ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం,అవగాహన కల్పించాలని ప్రతి గ్రామంలో టామ్ టామ్ చేయించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ అధికారి ఉదయం 10 గం.లనుండి సాయంత్రం 5 గం.లవరకు హాజరై ఫారం 6,7,8లతో ఉండాలని ఆదేశించారు. ఎవరైనా ఉపస్థితిలేని పక్షంలో అట్టి బిఎల్‌ఓపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిఎల్‌ఓ సూపర్‌వైజర్లు తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లను తప్పనిసరిగా తిరిగి తహసిల్దార్‌కు నివేదిక ఇవ్వాలని, తహసిల్దార్‌లు తమ పరిధిలో,ఈఆర్‌ఓలు జిల్లాకలెక్టర్ సైతంక్షేత్రస్థాయిలో పర్యటించి క్యాంపెయిన్ సజావుగా, పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఏపోలింగ్ స్టేషన్‌లో ఎన్నిఆన్‌లైన్, ఆఫ్ లైన్ దరఖాస్తులు వచ్చాయో జాబితా రూపొందించుకోవాలని అదేవిధంగా ఆ పోలింగ్ స్టేషన్‌పరిధిలో చనిపోయిన ఓటర్ల జాబితా సిద్ధం చేసుకుని తర్వాత విచారణ నిర్వహించి జాబితా నుంచి పేరు తొల గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులు జాబితా తయారు చేసి సిద్ధం చేసుకో వాలన్నారు. ఎక్కడ ఏ పోలింగ్ స్టేషన్‌లోబూత్ లెవల్ అధికారి లేరు అని ఫిర్యాదు రాకూడదని తెలియ జేశారు. ఈ క్యాంపెయిన్‌లో కొత్తగాఓటరు జాబితాలో పేరు నమోదుతో పాటు, పోలింగ్ బూత్‌మార్పు, నియోజకవర్గం మార్పు,ఇతరత్రా మార్పు చేర్పులు సైతం చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈజూమ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు అదేవిధంగా డిసెంబర్ నెలలో 3,4 తేదీల్లో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటరు జాబితాలో పేర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా బిఎల్‌ఓ పోలింగ్ స్టేషన్‌లో ఉపస్థితి లేదని తెలిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి ఉన్నందున అందులో మార్పు చేర్పులు చేసుకోదలచిన ఓటర్లు సైతం ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి, జగదీష్, రాణి పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసుల భద్రతా, భరోసా కల్పించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### నేరాల నిర్మూలనకై శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం : వనపర్తి అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్

**వనపర్తి క్రైమ్,నవంబర్ 25 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని బుడగజంగాల కాలనీలో శుక్రవారం ఉదయం అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో సీఐలు 03, ఎస్సైలు 12, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు సిబ్బంది మొత్తం 88మంది పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. 8పార్టీలుగా విడిపోయి నాలుగు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి కొంత మంది వ్యక్తిగత వివరాలు సేకరించి వారిని పేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా వారి వేలిముద్రలు తీసుకొని వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయనా అనే విషయాన్ని చెక్ చేసి 150 ఇళ్లను సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సరైన పత్రాలులేని 26ద్విచక్ర వాహనాలు, 1ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వాహనాలకు సంబందించి సరైన ధృవపత్రాలు చూపించి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ప్రజల రక్షణ, ప్రజలకు భద్రతాభావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారనే విషయం కూడా తెలుస్తుందని చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు ఎండాలని అన్నారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్సు, పొల్యూషన్ కలిగి ఉండాలని అన్నారు. మహిళల భద్రతే పోలీసు లక్ష్యం అని అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు, గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందు బాటులో ఉంటారని తెలిపారు.వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీలలో, గ్రామాలలో, స్వీయరక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్రవహి స్తుందని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాలు ఉండడం వల్ల ఎవరైనా దొంగతపాలు చేయ దానికి,అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. మీ కాలనీలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసు లేదా డయల్ 100కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామని అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు సీఐ రత్నం, వనపర్తి రూరల్ ఎస్సై చంద్రమోహన్, వనపర్తి పట్టణ ఎస్సై యుగంధర్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బుడగ జంగాల కాలనీలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, కాలనీవాసులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్

## పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు అధికారులు పూర్తి సహకారం అందించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**మహబూబ్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో వచ్చే నెలలో నిర్వహించనున్న పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. శుక్రవారం ఆయన తన చాంబర్‌లో జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లుతో కలిసి పోలీస్ రిక్రూట్‌మెంట్ సందర్భంగా చేయనున్న ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ యంత్రాంగం తరపున కులము, ధృవపత్రాల జారీ, స్టేడియం గ్రౌండ్‌లో అవసరమైన ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు,టాయిలెట్స్ వంటివికల్పించాలని డివైఎస్ఓను ఆదేశించారు. విద్యాశాఖ తనపున 60 మంది పీఈటీలను కేటాయించాలని డీఈఓ రవిందర్‌ను ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ తరపున ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరల్ మెడిసిన్, మహిళా అభ్యర్థుల కోసం గైనకాలజిస్టు, కార్డియిక్ స్పెషలిస్టులు, అవసరమైన మందులను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఇంఛార్జి వైద్యారోగ్యశాఖ అధికారి డా. శశికాంత్‌ను ఆదేశించారు. పంచాయతీరాజన ఇంజనీరింగ్‌శాఖ తరపున బారికేడింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ ఈఈ నరెందర్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీ తరపున తాగునీరు, టాయిలెట్లు, ఇతర పరిశుభ్రత కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను ఆదేశించారు. రిక్రూట్‌మెంట్ జరిగినన్ని రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్‌కో ఎస్ఈ ఎంవివిఎస్ మూర్తిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హైదరాబాద్, సైబరాబాద్ తర్వాత అతిపెద్ద మొత్తంలో అభ్యర్థులు జిల్లాలో నిర్వహించేపోలీస్ రిక్రూట్‌మెంట్‌కుహాజరవుతున్నారని, సుమారు 23,500ల మంది హాజరవుతున్నట్లు తెలిపారు. మొదటిసారిగా ఆర్ఎఫ్ఐడి ట్రాక్‌పై ఒకేసారి 50 మంది అభ్యర్థులు రన్నింగ్‌ను రికార్డు చేసేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకుగాను స్టేడియంలో అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డీఈఓ రవిందర్, ఇంఛార్జి డిఎంహెచ్ఓ డా.శశికాంత్, జిల్లాఫైర్‌అధికారి సుధాకర్, ట్రాన్స్‌కో ఎస్ఈమూర్తి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్

**మహబూబ్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** డిసెంబర్ 4న రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు శుక్రవారం తనిఖీ చేశారు. కార్యాలయం ముందు లాన్, హెలిప్యాడ్ అదేవిధంగా చుట్టుపక్కల మొక్కల ఏర్పాటు,ఇతర పనులను పరిశీలించారు. కార్యాలయం లోపల ఏర్పాటు చేస్తున్న డెస్కులు, ఇతర పనులను, పూల మొక్కలు, డెకరేషన్‌లైట్లు, తదితర అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలను ఇచ్చారు . ముందుగానే సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ట్రాన్స్‌కో ఎస్ఈ ఎంవి ఎస్‌మూర్తి, ఆర్అండ్‌బి ఈఎం నర్సింగం, ఈఈ స్వామి,డీఈ సంధ్య, ఉద్యానశాఖ ఏడి సాయిబాబా ఉన్నారు.



జిల్లా కార్యాలయాల సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**కల్వకుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో పకడ్బందిగా అమలు చేయాలని జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. శుక్రవారం చారకొండ మండల రైతు వేదిక భవన్‌లో ఎంపీపీ నిర్మల విజయేందర్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల తీరును ఆయా మండలాది కారులు సభలోచదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సభ దృష్టికి సమస్యలు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వాటిని పూర్తి స్థాయిలో అమలు పరిచే బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందని, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలో ఏమైన విద్యుత్ సమస్యలు ఉంటే అధికారులు తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా చారకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో పోడు భూములకు సంబంధించిన గ్రామ సభ సభ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పాల్గొని రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిర్సనగండ్ల గ్రామానికి చెందిన అంజయ్య కుమారుడు అశోక్ మృతి చెందడంతో అంజయ్య కుటుంబాన్ని జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బక్కమ్మ, రైతు బంధు అధ్యక్షులు యాదయ్య, తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ జయసుధ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

### వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**లింగాల,నవంబరు 25 ప్రభాతవార్త :** రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరి మొదటి రకం మద్దతు ధర రూ. 2060, రెండవ రకం వరి మద్దతు ధర రూ. 2040 రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. మండలంలోని 8 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి పోసపోకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని కోరారు. సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకటగిరి, సింగిల్‌విండో డైరెక్టర్లు శంకర్‌నాయక్, బాలరాజ్ గౌడ్, అల్లె శ్రీనివాసులు, సీఈఓ పాండు, మండల వ్యవసాయ అధికారినాగార్జునరెడ్డి, ఏఈఓ ప్రతిమ, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**మహ్మదాబాద్,నవంబరు 25 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేది టీచర్లేనని అముదాలగడ్డ తండా సర్పంచ్ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మహ్మదాబాద్ మండలంలోని అముదాలగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం అభినందనీయమని దీనివల్ల పిల్లల్లో కూడా చదువులో సామర్థ్యంతో పాటు స్టేజ్ ఫియర్ పోతుందని విద్యార్థులకు చదువుపై ఒకనమ్మకం అనేది ధృడంగా ఏర్పడుతుందని అన్నారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవడతో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పిల్లలు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**లింగాల,నవంబరు 25 ప్రభాతవార్త:** పిల్లలు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఎస్‌వికె మండల కో ఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జీవన నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బాలల సంఘంలో జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రమీల వారికి హెల్త్ పరంగా వచ్చే సమస్యల పట్ల వివరించారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ, నవంబర్ 25, ప్రభాతవార్త:** మర్రిగుంత తాండ గ్రామ పంచాయతీలోని నెమలిగుండుతాండకు చెందిన రాంచందర్‌నాయక్ కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రాంచందర్‌నాయక్ ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా చెదురుపల్లి గ్రామ పంచాయతీలోని బొల్లిగుట్టతాండకు చెందిన నంద్యా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్‌లు వరలక్ష్మి పంతుల నాయక్, శ్రీనునాయక్, పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో అంజయ్య, వెంకటేష్, జయరాం, దేవేందర్, మురళి, చందర్, సక్రు, ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, రమేష్‌నాయక్, కొండలు, జగన్, రాహుల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పడమటి ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

**మక్తల్, నవంబరు 25 ప్రభాతవార్త:** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయస్వామి ఆలయంలో ఈఓ శ్యాంసుందరచారి, భీమాచారి ఆధ్వర్యంలో లెక్కించగా ఏడు లక్షల 57 వేల 160 రూపాయలు జమయ్యాయి. ఆంజనేయస్వామి తిరుణాలకు ముందు హుండీ లెక్కించడం ఆచారం. అందుకుగాను ఉదయం స్వామికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి అధికారుల సమక్షంలో హుండీలను ఓపెన్ చేయగా ఆరులక్షల 97 వేల 950 వందలు, నాణాలు 59,212 లెక్కించగా మిశ్రమ వెండి ఆభరణాలను యధావిధిగా హుండీలో ఉంచడం జరిగింది. ఆంజనేయస్వామి ప్రధాన పూజారిప్రాణేష్,అరవింద,శ్రీనివాసులు,రజనీకాంత్‌భక్తులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి ఉత్తమ పురస్కారం

**గండీడ్, నవంబరు 25 ప్రభాతవార్త:** గండీడ్ మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈఎం టి సాయికుమార్, మాధవులు శుక్రవారం ఉత్తమ పురస్కారం అందు కున్నారు. వాహనం మైలేజ్, పరిశుభ్రత విభాగాల్లో అందుకున్నారు. ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ డిస్ట్రిక్ మేనేజర్ రవికుమార్ చేతుల మీదుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తీసుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఎగ్జిక్యూటివ్ డిస్ట్రిక్ మేనేజర్ రవికుమార్ వారిని అభినందించి మాట్లాడుతూ ఆపదలో ఉన్నామంటూ ఎవరైనా బాధితులు ఫోన్ చేస్తే సకా లంలో స్పందించి వారిని ఆసుపత్రికి క్షేమంగా చేర్చడం వారికి వైద్యం అందించి వారికి ధైర్యాన్నిస్తూ ప్రాణాలు కాపాడుతున్నారని 108 అంబులెన్స్ అందరికి అందుబాటులో ఉంటూవైద్య సేవలు అందించడంవారి సేవలను గుర్తించి ఉత్తమ పురస్కారాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

